# తిరుమల, తిరుచానూరు, తిరుపతి క్షేత్రజ్ఞులను చెన్నయ్, త్యాగరాజనగరంలో వేంకటనారాయణ సాలలోనే దర్శించి తరించండి!

రెండవ తిరుమల, తిరుచానూరు, తిరుపతిలుగా వెలయనున్నదని వెంకటనారాయణరోడ్‌యని ముందే పేరు పెట్టారేమో! అక్కడ కాలూనితే చాలు తిరుమల శ్రీనివాసుడు, తిరుచానూర్ పద్మావతి అమ్మ, తిరుపతి గోవిందరాజులు దర్శనమిస్తారు. రెండవ తిరుమలగా ఈ దివ్యమందిరం ఆనందనిలయమైంది. తిరుమల క్షేత్రంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం, నీరాజనాలు, నివేదనలు, కల్యాణసేవలన్నీ జరుగుతున్నాయ్. భక్తులు మొక్కుబడులు తీర్చుకోవడానికి 'హుండీ' ఏర్పాటు చేసారు. శనివార, ఆది వారాలూ, ప్రత్యేక పండుగల్లో ముఖ్యంగా జనవరి 1, వైకుంఠ ఏకాదశి పర్వదినములలో తిరుమల క్షేత్రాన్ని దర్శించినట్లు లక్షమంది భక్తులు దేవేరిలతో కూడిన వెంకటేశ్వరుణ్ణి (తిరుచానూర్ పద్మావతి అమ్మ అలాగే వుంటుంది.) తిరుపతి లోని గోవింద









A.E.O ప్రభాకరరెడ్డి

**పుష్కరం క్రితం అప్పటి అధికారి మాధవరావుగారికి ఈ క్షేత్రం రెండవ తిరుమల అవుతుందని చెప్పాను.**



అధ్యక్షుడు ఆనందకుమార్‌రెడ్డి

రాజు అనండి శ్రీరంగం రంగనాథుణ్ణి అనండి– ఇక్కడే ఒక్కసారి యుజ్జగమూర్తుల్ని తనివితీరా దర్శించవచ్చు. తీర్థం, శటారీ, తులసీదళాలను, పూజా కుంకుమ ప్రసాదాలను స్వీకరించవచ్చు. ప్రత్యేక దినాల్లో తిముల లడ్డూలను విక్రయిస్తారు. తిరుమలలో ఉన్నట్టే – ఇక్కడ పాలకమండలి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉన్నారు. ఆనందకుమార్ రెడ్డి అధ్యక్షతన ఏర్పడిన పాలకమండలి వచ్చినప్పట్నుంచీ తిరుమలలో జరిగే వేడుకల్ని యధాతథంగా ఇక్కడ చేస్తున్నారు.

ఆస్థానమండపంలో రోజువారీ కార్యక్రమాలు జరుగుతున్నాయ్. A.E.O ప్రభాకర్‌రెడ్డి తిరుపతి ధీటుగా నిర్వహణ చేస్తున్నారు.

